DD9 వార్త

తెలుగు దినపత్రిక

ఆదివారం 05-04-2026


## తప్పు ఒకరిది.... శిక్ష నలుగురికి!!

- మృత్యు వేగం.. సింగరేణి ఇంట విషాద రాగం
- ప్రాణం తీసిన 'తొందర'.. ముక్కలైన ఒక ఉద్యోగి కల
- రహదారిపై రక్తపాతం... యమపాశమైన నిర్లక్ష్యం
- విధి వంచించింది... మృత్యువు కబళించింది




రోడ్లపై నెత్తురు ఏరులై పారుతోంది. గమ్యస్థానానికి చేరాల్సిన ప్రాణాలు సగం దూరంలోనే గాలిలో కలిసిపోతున్నాయి. తాజాగా అతివేగం ఒక సింగరేణి ఉద్యోగి కుటుంబాన్ని తీరని శోకసంద్రంలో ముంచేసింది. కళ్లముందే తిరుగుతున్న మనిషి, స్వల్ప నిర్లక్ష్యం కారణంగా విగతజీవిగా మారడం స్థానికులను కలచివేస్తోంది.

8



## కాంబోజ చెరువుకు మరమ్మత్తుల కరువు

తాడ్వాయి మండలానికి సమీపంలోని నర్సింగాపురం గ్రామ పరిధిలో ఉన్న కాంబోజ చెరువు మరమ్మత్తుల కోసం ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభానికి ఇంకా రెండు నెలలు మాత్రమే మిగిలి ఉండగా చెరువు పరిస్థితి దారుణంగా ఉందని వారు అంటున్నారు. చెరువులో తూము లీకేజీ వల్ల వర్షపు నీరు నిల్వ కాకుండా బయటకు వృథాగా వెళ్లిపోతుందని, దీని వల్ల సాగునీరు అందక గత 20 ఏళ్లుగా పంటలు సాగు చేయలేక భూములు బీళ్లుగా మారాయని రైతులు తెలిపారు.

### వర్షాకాలం ముందు చర్యలు తీసుకోవాలంటున్న రైతులు

- 20 ఏళ్లుగా సాగునీరు లేక బీళ్లుగా మారిన భూములు
- తూము లీకేజీతో వృథాగా పారుతున్న వర్షపు నీరు
- తాత్కాలిక చర్యలకే పరిమితమైన అధికారులు
- ప్రతిపాదనలు మాత్రమే... పనులు ఎప్పుడని రైతుల ప్రశ్న
- నర్సింగాపురం, ఇందిరానగరం, కామారం రైతులకు నష్టం
- తూము, మత్తడి, కాలువలు మరమ్మత్తు చేస్తేనే సాగునీరు
- మంత్రి సీతక్క దృష్టి సారించాలని రైతుల విజ్ఞప్తి
- నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం కోరుతూ డిమాండ్

10

ఏటూరునాగారం క్రైమ్, ఏప్రిల్ 4 (డిడి9 వార్త)

## ఎన్‌టీపీసీ దక్షిణ ప్రాంతానికి నూతన బాస్



8

- అజయ్ శర్మ అదనపు బాధ్యతలు స్వీకరణ
- మూడు దశాబ్దాల అనుభవం మెకానికల్ ఇంజనీరింగ్ నుండి ప్రాజెక్ట్ లీడర్షిప్ వరకు
- తెలంగాణ కీలక అధికారులతో భేటీ

## మాధాపూర్‌లో చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్

- రెండు నెలల్లో పూర్తి చేయాలంటూ అధికారులకు ఆదేశం
- పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలంటూ హైడ్రా కమిషనర్ హితవు

2



## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి దుర్మార్గం

- దాడి సమయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు
- దోషులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి

9



## మాధాపూర్‌లో చెరువులను పరిశీలించిన

# హైడ్రా కమిషనర్

- రెండు నెలల్లో పూర్తి చేయాలంటూ అధికారులకు ఆదేశం
- పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలంటూ హైడ్రా కమిషనర్ హితవు
- చెరువుల చెంత ప్రభుత్వ భూములుంటే స్వాధీనానికి సూచనలు





**హైదరాబాద్, ఏప్రిల్ 04(డిడి9 వార్త):**

మాధాపూర్‌లోని తమ్మిడికుంటతో పాటు సున్నం చెరువులను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు శనివారం పరిశీలించారు. చెరువుల పునరుద్దరణ పనులు జరుగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి.. అధికారులతో సమీక్షించారు. రెండు నెలల్లో చెరువుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శుక్రవారం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారు ఆకస్మికంగా తమ్మిడికుంటను పరిశీలించిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు శనివారం సందర్శించారు. ఐటీ కేంద్రానికి చేరువుగా ఉన్న తమ్మిడికుంటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా.. ఇక్కడకు వస్తే ఒత్తిడి కూడా దూరమమయ్యేలా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డిగారు సూచించిన విషయాన్ని చెరువు అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్న అధికారులకు కమిషనర్ చెప్పారు. చెరువు చుట్టూ పచ్చదనం నిండుగా కనిపించాలని సూచించారు. బయట కంటే చెరువు చెంత 3 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. చెరువు చుట్టూ పాత్ వేలు, కూర్చొని సేద దీరేందుకు వీలుగా సీటింగ్ వ్యవస్థ, పార్కులు, పచ్చిక బైళ్లు.. ఉండేలా చూడాలన్నారు.

### ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోండి..

చెరువుల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల గురించి పూర్తి స్థాయిలో విచారించి.. వాటిని స్వాధీనం చేసుకుని చెరువు అభివృద్ధిలో భాగం చేయాలని అధికారులను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు ఆదేశించారు. ఆక్రమణదారుల పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సున్నం చెరువు చెంత సర్వే నంబరు 30, 31కి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుని.. ప్రభుత్వ భూమి ఉంటే అంగుళం కూడా పోకుండా సెక్యూర్ చేయాలన్నారు. ఈ రెండు సర్వే నంబర్ల మధ్య ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా.. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తమ్మిడికుంట చెరువుకు పై భాగంలో కింది భాగంలో ఉన్న ప్రభుత్వ భూములను తమదిగా క్లైమ్ చేస్తున్న వారి పత్రాలను పరిశీలించాలన్నిరు. తమ్మిడికుంట చెరువును ఎంతో సుందరంగా తీర్చి దిద్దుతుంటే.. పై భాగంలో వేస్తున్న చెత్త, వ్యర్థాల వల్ల మళ్లీ నీరు కలుషితమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు.

### వరద కాలువ సమస్యను పరిష్కరిస్తాం..

సున్నం చెరువు చెంతన ఉన్న బోరబండ బస్తీ, ఎన్ ఆర్ ఆర్ పురం నుంచి వచ్చే వరద నీరు నేరుగా చెరువులోకి కలిసేలా ఇన్‌లెట్లను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు పరిశీలించారు. వరద నీరు చెరువులోకి చేరేలా.. మురుగు నీరు కిందకు పోయేలా డైవర్ట్ కాలువ నిర్మాణం కూడా పూర్తయ్యిందని.. త్వరలో అనుసంధానం చేయాల్సి ఉందని అధికారులు ఈ సందర్భంగా కమిషనర్‌కు వివరించారు. అయితే ఈ అనుసంధానం జరగకపోవడంతో సున్నం చెరువు రోడ్డు నుంచి బస్తీలోకి వెళ్లే మార్గం ప్రమాదకరంగా మారిందని.. ఇక్కడ పైపులైన్లు వేసి మురుగు సాఫీగా సాగేలా చూడాలని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా.. రెండు రోజుల్లో మున్సిపల్ అధికారులతో కలిసి వచ్చి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. సున్నం చెరువును ఆనుకుని వెళ్తున్న హైటెన్షన్ వైర్ల కింద ఆక్రమణలను తొలగించి.. రహదారి విస్తరణపై చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.





# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ రెవిన్యూసి హెచ్ మహేందర్ జి తో కలిసి తహసీల్దార్లు, డిటిలు ఎంపిఎస్ ఓ లు, ఆర్ ఐ లతో జనగణన ఇండ్ల గణన ప్రక్రియలు మ్యాప్ తయారీ పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని ప్రక్రియ నిర్వహణ సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానా న్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు దేశంలోనే తొలిసారిగా జనగణన ను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు చార్జెస్ (మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని 800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని ఎన్యుమరేటర్ బ్లాక్ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్ ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాశ్ తహసీల్దార్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు మంజుల ఎస్ ఓ లాల్ డిటిలు ఎంపిఎస్ ఓ లు ఆర్ఐలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# బర్తపురం నరేష్ కుటుంబాన్ని పరామర్శ

**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన భర్తపురం నరేష్ తండ్రిగారు బర్తపురం కొమురయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి భర్త పురం కొమురయ్య గారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పార్టీ తాటి కృష్ణ భర్త పురం నరేష్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ధైర్యాన్ని కల్పించి భర్తపురం కొమరయ్య గారికి ఆత్మ శాంతించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ తాడ్వాయి మాజీ జెడ్పిటిసి పులుసం సరోజన పురుషోత్తం తాడ్వాయి సర్పంచ్ కొట్టెం ప్రవళిక గున్ను చిట్టి మల్ల సమ్మయ్య ఆలేటి ఇంద్రారెడ్డి యలవర్తి శ్రీనివాసరావు డాక్టర్ సాంబయ్య రాధ పటేల్ వనజ తదితర నాయకులు పాల్గొని నివాళులర్పించారు

# ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను నిలదీస్తాం

- మాదరి మధు 7వ వార్డు మెంబర్ ఏటూరునాగారం

**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి, కేవలం ప్రచారానికే పరిమితమైన మంత్రి సీతక్క తీరును ఏటూరునాగారం 7వ వార్డు మెంబర్ మాదరి మధు తీవ్రంగా తప్పుబట్టారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు గారిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు వైఫల్యాన్ని సహాయం అని కలరింగ్ ఇస్తారా గద్దెల వద్ద అధికారుల నిర్లక్ష్యం వల్ల ఓ పసిబాలుడు ప్రమాదానికి గురైతే దానికి నైతిక బాధ్యత వహించాల్సింది పోయి సొంత ఖర్చుతో వైద్యం అంటూ పబ్లిసిటీ చేసుకోవడం ఏంటని మధు ప్రశ్నించారు ఇది మీరు చూపిస్తున్న ఉదారత కాదు మంత్రి మీ శాఖ వైఫల్యానికి మీరు ఇస్తున్న పరిహారం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు *7వ వార్డు సాక్షిగా అడుగుతున్నా * అభివృద్ధి ఎక్కడ ఒక వార్డు మెంబర్‌గా నేను అడుగుతున్నాను మేడారం రోడ్ల నాణ్యత ఎక్కడ ఉంది గుంతలమయమైన రోడ్లు మీకు కనిపించడం లేదా సీసీ రోడ్ల పేరుతో ప్రజాధనం ఎవరి జేబుల్లోకి వెళ్తోంది పనులు పూర్తి కాకుండానే నిధులు ఎలా డ్రా చేశారు? వీటికి సమాధానం చెప్పే ధైర్యం ఉందా అని నిలదీశారు లక్ష్మణ్ బాబు గారిని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు మా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు నిత్యం




ప్రజల మధ్య ఉంటూ సమస్యలపై పోరాడుతుంటే మీకు వణుకు పుడుతోంది మా నాయకుడు ప్రజలకు అన్నం పెట్టే నాయకుడే తప్ప ప్రజల నోటికాడ అన్నం లాక్కునే వ్యక్తి కాదు గత చరిత్రలు కాదు ఇప్పుడు మీరు చేస్తున్న అవినీతి లెక్కలు బయటపెట్టండి" అని డిమాండ్ చేశారు *మీడియాపై దాడి అప్రజాస్వామికంనిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేస్తున్న HBN ఛానల్ మరియు మీడియా మిత్రులపై దాడులు చేయడం వారిని భయభ్రాంతు లకు గురిచేయడం మీ అహంకారానికి నిదర్శనం నిజాలు రాస్తే అసత్య ప్రచారాలు అని ముద్ర వేయడం ఆపాలని హితవు పలికారు అధికార ఉన్నదని నోరు పారేసుకుంటే ములుగు గడ్డపై మీకు తిరుగుబాటు తప్పదు బిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే మీ ఇంటిని ముట్టడించడానికి కూడా వెనుకాడం. ఇప్పటికైనా అబద్ధాల రాజకీయం మాని నియోజ కవర్గ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని మా నాయకుడు దేపాక శ్రీరామ్ విసిరిన సవాల్‌ను స్వీకరించండి

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి ఖండన – ‘ప్రజాస్వామ్యానికి అవమానం’

- డైవర్షన్ పాలిటిక్స్ కోసమే ఘటన – మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపణలు



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) గారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే చర్యగా ఆయన అభివర్ణించారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో చందర్ మాట్లాడుతూ..., రాష్ట్రంలో ప్రజా పాలన కాకుండా గుండాల పాలన నడుస్తోందని ఆరోపించారు. ఎన్నికల హామీల అమలులో వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు “డైవర్షన్ పాలిటిక్స్”లో భాగంగానే ఈ దాడి జరిగిందని విమర్శించారు. ఈ దాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసన్నల్లో జరిగిందని, దీనికి పూర్తి బాధ్యత ఆయనదేనని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో కాంగ్రెస్ నాయకులు వివేకం కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు ఈ కాంగ్రెస్ పాలనలో కొత్తవి కావని, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు రోజువారీగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలు వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మారిపోయారని విమర్శించారు. “ఇందిరమ్మ పాలన” పేరుతో రాక్షస పాలన కొనసాగుతోందని, ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉండి రాష్ట్ర పాలనను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇలాంటి దౌర్జన్యాలకు వెనుకడుగు వేయరని, ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవానికి ఘన ఏర్పాట్లు..!

- జెండా గద్దెకు స్వయంగా రంగులు వేసిన కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవం (ఏప్రిల్ 6)ను పురస్కరించుకొని రామగుండం పట్టణంలో నేడు శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న బీజేపీ జెండా గద్దెను శుభ్రపరచి రంగులు వేసి అలంకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని స్వయంగా జెండా గద్దెకు రంగులు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ..., పార్టీ జెండాకు గౌరవం ఇవ్వడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. జెండా గద్దె చుట్టూ శుభ్రత పాటించడం, కొత్త జెండాలు కట్టించడం వంటి కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా నిర్వహించాలని సూచించారు. అలాగే 05042026 (ఆదివారం) రోజున ప్రతి బీజేపీ కార్యకర్త తమ ఇంటిపై, అలాగే తమకు తెలిసిన వారి ఇళ్లపై బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. 06042026న బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్లలో ముఖ్య కూడళ్లు, మెయిన్ చౌరస్తాలలో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను మమేకం చేసి పార్టీ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా సంబరాలు జరుపుకోవాలని కోరారు. ఈ జెండా కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బీజేపీ సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనారాయణ, తడగొండ నరసయ్య, పాకాల నరసింహారెడ్డి, కోడూరు రమేష్, జక్కుల నరహరి, మామిడి వీరేశం, అంకరి భరత్, గంగారాజు, జక్కుల ప్రవీణ్, వెంకటేష్, నరేష్, శిలారపు







# పెరిక సంఘం ఆధ్వర్యంలో సురేంద్రబాబుకు ఘన సన్మానం

**మంగపేట, ఏప్రిల్ 04 డీడీ 9 వార్త**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా నియమితులైన పూజరి సురేంద్రబాబును మంగపేట మండలంలోని పెరిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం చెరుపల్లి గ్రామంలోని కోదండ రామాలయం ప్రాంగణంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సురేంద్రబాబుకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్దలు, సంఘ నాయకులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన నేతలు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సురేంద్రబాబు పార్టీకి అంకితభావంతో పనిచేసిన క్రమశిక్షణ గల కార్యకర్త అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సురేంద్రబాబు నియామకం పట్ల పెరిక సంఘం నాయకులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చ ముకుందం, అచ్చ వెంకన్న, బరపాటి నర్సింహారావు, అచ్చ నరేష్, సంతసాని భద్రయ్య, అచ్చ రమేష్, రాగం శ్రీనివాస్, అచ్చ జయప్రకాష్, ముత్తినేని రాజేశ్వరరావు, దొంగరి నాగేష్, పూజరి రమేష్, పూజరి భాస్కర్, ముత్తినేని సత్యనారాయణ, ముత్తినేని భాస్కర్ రావు, తిప్పని సురేందర్, అచ్చ మహేష్, మంచాల నాగయ్య, మంచాల లక్ష్మయ్య, అచ్చ శ్రీను, పోకల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రెడ్కో మాజీ చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి ఖబర్దార్

- **చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వహక అధ్యక్షులు**



**మంగపేట ఏప్రిల్ 04డీడీ 9 వార్త**

మేడారంలో జరిగిన బాలుడిపై సంఘటన హృదయ విదారకం. మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుమారుడు వివన్ కుటుంబాన్ని పరమార్శించి హాస్పిటల్ ఖర్చుల బాధ్యత తీసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క సేవాభావం ప్రజలందరికీ స్పష్టంగా కనిపించింది.

అయితే అధికారాన్ని కోల్పోయిన తరువాత అసహనం, అసూయతో వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్న ఏరువా సతీష్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఒక యాదృచ్ఛిక సంఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మీ రాజకీయ దివాళా స్థితిని బహిర్గతం చేస్తోంది.

మీరు పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు ములుగు ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటి? ప్రజలకు చూపించే ఒక్క స్పష్టమైన ఉదాహరణ అయినా ఉందా? లేక ఇప్పుడు ఇతరుల కృషిని చూసి విమర్శించడం మాత్రమే మీ రాజకీయంగా మిగిలిన మార్గమా?

మేడారం అభివృద్ధి నేడు దేశం దాటి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ స్థాయికి తీసుకువచ్చిన మంత్రి సీతక్క పై అసత్య ఆరోపణలు చేయడం ప్రజల అవగాహనను అవమానించడం వంటిది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో జంపన్న వాగు ఉద్ధృతంగా ప్రవహించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు మీరు కనిపించలేదు. అదే సమయంలో ప్రజల మధ్య నిలబడి సహాయం చేసిన నాయకత్వం మా సీతక్క దే. ఇది ములుగు ప్రజలు మర్చిపోలేరు. కాబట్టి అసత్య ప్రచారం, వ్యక్తిగత విమర్శలు మానుకుని బాధ్యతాయుతంగా మాట్లాడండి. ప్రజలు అన్ని గమనిస్తున్నారు మీ మాటలకు తగిన సమాధానం ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఇస్తారు.





# స్టేషన్ ఘనపూర్‌లో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జనగామ ఏప్రిల్ 04(డిడి 9వార్త )**

రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, మక్కలకు కేంద్రం ప్రకటించిన రూ.2400 మద్దతు ధర ఉన్నప్పటికీ వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, దీంతో రైతులు ఎకరానికి రూ.20 వేల వరకు నష్టపోతున్నారని అన్నారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

రైతులు ప్రభుత్వ కేంద్రాలను వినియోగించుకుని మద్దతు ధరకు పంటను అమ్ముకోవాలని సూచించారు. అలాగే వ్యవసాయ యాంత్రికరణ ద్వారా ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని అందజేశారు.

# మేడారం గద్దెల వద్ద గాయపడ్డ యువన్ ని అతని కుటుంబని పరమర్శ

- **తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి**
- **ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి**



**డి ది 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా తాడ్వాయి మేడారం గద్దెల వద్ద గత నెల 25న జరిగిన ప్రమాదనీకి మంత్రులు సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండా సురేఖ బాధ్యత వహించాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు హన్మకొండలో ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజా రి కుమారుడు యువన్ ను పరామర్శించారు బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు మంత్రు లు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు బాలుడికి అయ్యే ఖర్చు వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి అతడి భవిష్యత్తు కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు బాధితుడి తల్లిదండ్రులకు ఒక్కరి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సూచించారు వీరివెంట ఎట్టి జగదీష్ మాజీ జడ్పీటీసీ రామాసహాయం శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్, ఈసం రామ్మూర్తి, మాజీ మదరి రామయ్య కె యు బిఆర్ఎస్వి నాయకులు కొనుకంటి ప్రశాంత్ తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు పై కాంగ్రెస్ నేతల విమర్శలు అనర్థకమని ధనలక్ష్మి స్పందన

**మంగపేట ఏప్రిల్ 04డీడీ 9 వార్త**

ములుగు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారిపై కాంగ్రెస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని బి ఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి తీవ్రంగా విమర్శించారు.

మేడారం ప్రాంతానికి చెందిన పూజారి సిద్ధబోయిన రమేష్‌కుటుంబాన్ని లక్ష్మణ్ బాబు పరామర్శించిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక రాజకీయాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.

మేడారం జాతర సమయంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా ఒక చిన్నారి కాలు విరిగి అంగ వైకల్యం ఏర్పడిన ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన లక్ష్మణ్ బాబు, బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారని తెలిపారు. "ఆందోళన చెందవద్దు, మీ కుటుంబానికి అండగా ఉంటాం" అని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

ఇలాంటి మానవతా దృక్పథంతో



చేసిన చర్యలను కూడా కొంతమంది కాంగ్రెస్ నాయకులు తప్పుగా చూపిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దురదృష్టకరమని ధనలక్ష్మి పేర్కొన్నారు.

అలాగే, లక్ష్మణ్ బాబు ములుగు జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, నిరుపేదలకు ఆర్థిక సహాయం చేసి మనోధైర్యం కల్పిస్తున్నారని వివరించారు.

జిల్లాలో లక్ష్మణ్ బాబు సుడిగాలి పర్యటనల కారణంగా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోతుందనే భయంతోనే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి విమర్శలకు దిగుతున్నారని కొమరం ధనలక్ష్మి అన్నారు.

# మంగపేట మండల కేంద్రంలో ఎస్సై సూరి ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి మహాసభ వాల్పోస్టర్ ఆవిష్కరణ

**మంగపేట ఏప్రిల్ 04డీడీ 9 వార్త**

మంగపేటలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారీ బహిరంగ సభ తో పాటు యువకులకు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరుగుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది యువత మంచి నడవడిలో నడుస్తూ వారి భవిష్యత్తును వారు కాపాడుకుంటూ మంచి నడవడిలో యువకులు ఉండాలని ఎస్సై సూరి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని యువకులు ముందుకు తీసుకుపోయి మంచి నడవడిలో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలివేరు అన్నమయ్య మాల మహానాడు మండల




అధ్యక్షులు మంచాల నాగేందర్ కమిటీ సభ్యులు పరికి శ్రీనివాస్ ఏంపెల్లి శంకర్ రఘు జగన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ అందజేత




**మంగపేట ఏప్రిల్ 04డీడీ 9 వార్త**

యువత సభ్యులతో పరిమితంగా ఉన్న యూత్ సభ్యుల పయనంలో ఎస్ ఐ టి ఆర్ సూరి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యువత సభ్యుల పయనాలను మంగళపేట ఎస్ ఐ టి ఆర్ సూరి అన్నారు. మంగళపేట మండలంలోని తొండాల గ్రామ యువకులకు శుక్రవారం హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో SI T.V.R. సూరి సార్ చేతుల మీదుగా వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు మనుష్యులను క్రమశిక్షణకు దోహదపడతాయని అన్నారు. అంతేకాక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించడం సమాజానికి నష్టం కలిగిస్తుందని, వీటి నుండి దూరంగా ఉండాలని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో SI శ్రీకాంత్ సార్, హోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ సయ్యద్ ఫయాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుంజాన్ ప్రశాంత్, నాయుడు గణేష్, సభ్యులు బాలు, మురళి, ములుగు జిల్లా ఎస్ ఐ ఎస్ అసోసియేట్ డివిజన్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ముద్రపు నరేందర్, క్రీడాకారులు, ఆటగాళ్లు పాల్గొన్నారు.







# మారుమూల ప్రాంతాలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలో టెలికాం సేవలను మెరుగుపరచడం పై జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశా న్ని నిర్వహించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి విస్తరణ ఇతర పనుల తవ్వకాల సమయంలో సంబంధిత అధికారులు అండర్‌గ్రౌండ్ టెలికాం కేబుల్స్ దెబ్బతినకుండా ఉండేందుకు తప్పనిసరిగా కాల్ బిఫోర్ యు డిగ్ CBuD మొబైల్ యాప్‌ను వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు సంబంధిత శాఖల అధికారులు వెంటనే కాల్ బిఫోర్ యు డిగ్' మొబైల్ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు టిఫైబర్ (TFiber) BSNL మరియు ఇతర ప్రైవేట్ టెలికాం సంస్థలు అటవీ ప్రాంతాల్లో కేబుల్స్ వేయడానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అనుమతులను త్వరితగతిన పరిష్కరించాలని టెలికాం టవర్ల ఏర్పాటులో ఎదురవుతున్న అనుమతుల సమస్యలను టవర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో ఉన్న జాప్యాన్ని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు కూడా మెరుగైన ఇంటర్నెట్ మరియు ఫోన్ నెట్‌వర్క్ అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వివిధ టెలికాం కంపెనీల ప్రోవైడర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫీజుల పేరుతో వేధింపులు చేస్తున్న
# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- **హాల్ టికెట్లను ఫీజులతో ముడిపెట్టడం అన్యాయం**
- **ఎంఈఓ కు విద్యార్థి, యువజన సంఘాల వినతిపత్రం**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులను వేధిస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు రామగుండం విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఈ నెల 8వ తేదీ నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ప్రైమరీ నుంచి 9వ తరగతి వరకు హాల్ టికెట్లు ముద్రించి, పూర్తి ఫీజు చెల్లించిన వారికే పరీక్షలకు అనుమతి ఇస్తామని తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే చర్యగా అభివర్ణించారు. సప్తగిరి కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్‌పై కూడా వారు ఆరోపణలు చేశారు. సీబీఎస్ఈ అనుమతులు లేకపోయినా హంగులు, ఆర్భాటాలతో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. ప్రీప్రైమరీ అనుమతులు లేకున్నా పాఠశాల నిర్వహణపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం అనుమానాస్పదమని విమర్శించారు. అదేవిధంగా, వచ్చే 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్న "ఒకే రాష్ట్రం - ఒకే యూనిఫామ్" విధానాన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కూడా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రుల అభిప్రాయాల ఆధారంగా ఫీజులు నిర్ణయించే విధానం తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1 నుంచి 6వ తరగతి వరకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ద్వారానే బోధన జరగాలని, కానీ కొన్ని పాఠశాలలు తమ సొంత పుస్తకాలను ముద్రించి అమ్ముతున్నాయని ఆరోపించారు. ఇటువంటి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఓపెనింగ్ పర్మిషన్ (ఓపీ)తో పాఠశాలలు నిర్వహిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరిమల్ల దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీ కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పిడుగు సిద్ధార్థ పాల్గొన్నారు.



# ఘనంగా "రన్ ఫర్ జీసస్ "ర్యాలీ...

- **వెంకటాపురంలో విశ్వాసుల సందడి..**

**ఏప్రిల్ 04 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగల సందర్భంగా శనివారం రన్ ఫర్ జీసస్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. జీసస్ సర్వెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని వెంకటాపురం పిఎస్ఐ తిరుపతిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ గ్రోమోర్ కంపెనీ నుండి ప్రారంభమై ప్రధాన రహదారులపై కొనసాగుతూ మార్కెట్ యార్డ్ వరకు నిర్వహించారు. సందర్భంగా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మొర్రం డేవిడ్ మాట్లాడుతూ.. మానవాళి రక్షణ కోసం ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించాడని ఆయన తెలిపారు. ప్రేమ, సమానత్వ భావాలతో జీవించాలని ఆయన సూచించారు. ర్యాలీలో పాల్గొన్న విశ్వాసులు యేసు ప్రభువు మానవాలికై చేసిన త్యాగాన్ని కొనియాడుతూ ఆయన జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన క్రైస్తవ సోదర, సోదరీమణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫెలోషిప్ అధ్యక్షులు ముర్రం డేవిడ్, కార్యదర్శి కె. డానియల్, కోశాధికారి సిహెచ్ కొర్నిల్, ఇతర సేవకులు, పాల్గొన్నారు.




# వేసవి కాలంలో ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

- **వడదెబ్బ నివారణ, ప్రథమ చికిత్సపై ఉద్యోగులకు సూచనలు – డాక్టర్ కె. పద్మ**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**

అర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, రామగుండం ఏరియా హాస్పిటల్ ఏసీఎంవో డాక్టర్ అంబికా ఆధ్వర్యంలో, ఈ రోజు జీడీకే2 ఇన్‌క్లైన్ గనిలో "వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారిణి డాక్టర్ కే. పద్మ ఉద్యోగులకు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు మరియు ప్రథమ చికిత్స విధానాలను వివరించారు. డాక్టర్ పద్మ మాట్లాడుతూ... వేసవిలో ఎక్కువగా నీరు తాగడం, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపీ, తలపాగా లేదా గొడుగు వాడాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. అదేవిధంగా శీతల పానీయాలు, మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు. తాజా పండ్లు, కూరగాయలు, బీన్స్ వంటి పోషకాహారం తీసుకోవాలని, ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ షేక్ అల్లావుద్దీన్, అదనపు మేనేజర్ జాన్సన్, డిప్యూటీ ఎస్.ఈ జి. కుమారస్వామి, సంక్షేమ అధికారి డి. గణేష్, పిట్ సెక్రటరీ పొన్నాల వెంకటయ్య, సనా జలపతి తదితర అధికారులు, సూపర్వైజర్లు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కపై తప్పుడు ఆరోపణలు సిగ్గుచేటు: జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు :కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి



**గోవిందరావుపేట, ఏప్రిల్ 4 ( డి డి 9వార్త)**

మంత్రి సీతక్క పై కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సీతక్క పై బురద చల్లడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. రాజకీయంగా ఎదగాలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేయడం వారి తక్కువ స్థాయి రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ముఖ్యంగా మేడారం జాతర అభివృద్ధి విషయంలో ప్రజల్లో తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారం గుడి ఆవరణ అభివృద్ధికి సుమారు 100 కోట్ల రూపాయలతో పనులు చేపడుతుంటే, 200 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం పూర్తిగా అబద్ధమని స్పష్టం చేశారు. ఎవరైనా ఆరోపణలు చేయాలంటే పక్కా ఆధారాలతో ముందుకు రావాలని సవాల్ విసిరారు. మేడారం జాతర పూజారి రమేష్ కుమారుడి ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రమాదానికి గురైన అతడిని స్వయంగా పరామర్శించిన సీతక్క , తన సొంత ఖర్చులతో వైద్యం చేయిస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. మేడారం అభివృద్ధి పనులు ప్రారంభమైనప్పటి నుంచి అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో మేడారం పరిస్థితి ఎలా ఉందో, ఇప్పుడు ఎలా మారిందో ప్రజలకు స్పష్టంగా తెలుసని పేర్కొన్నారు. అభివృద్ధిని సహించలేక కొందరు నాయకులు ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకుని బాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు. ప్రజల అభిమానాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని స్పష్టం చేశారు.

## ఇందిరా నగర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం అన్నప్రాశన, శ్రీమంతం కార్యక్రమాలు

- **18వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి ముఖ్య అతిథి**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**

ఇందిరా నగర్‌లోని అంగన్వాడీ కేంద్రం (కోడ్ నం. 125) లో చిన్నారుల కోసం అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాలు, అలాగే గర్భిణీ స్త్రీలకు సంప్రదాయ శ్రీమంతం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ప్రాంతీయ ప్రజల సమక్షంలో సాంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా 18వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, శిశువుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, వారి విద్యా ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు. అలాగే శిశువులకు అన్నప్రాశన చేసి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఆశీర్వాదాలు అందించారు. గర్భిణీ స్త్రీలకు సంప్రదాయ శ్రీమంతం నిర్వహించి, వారికి కుటుంబ సభ్యులు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత, ఆర్పీ స్వప్న, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం సామాజిక ఐక్యతను పెంపొందించడంతో పాటు, చిన్నారుల విద్యాభివృద్ధి మరియు మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచింది.







## పపారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేయాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి**

**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన మౌలిక వసతులు కల్పించాలని తేమ శాతం కొలిచే పరికరాలు బరువుతూకం యంత్రాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అన్నారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఓపిఎం ఎస్ ద్వారా వెంటనే నమోదు చేసి ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు షెడ్లు విశ్రాంతి సౌకర్యాలు కల్పించి రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ముందస్తు చర్యలలో భాగంగా అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని తార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైసల్ హుస్సేని డిఆర్డిఓ శ్రీనివాసరావు ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ యునైటెడ్ టీమ్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

- **జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ దివాకర టీయస్**

**డి డి 9 వార్త ములుగు టౌన్**



ములుగు జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ టీయస్ దివాకర గారి చేత యునైటెడ్ టీమ్ తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ వాల్ క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ టీయస్ దివాకర క్యాలెండర్‌ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు ఈ సందర్భంగా యునైటెడ్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ షేక్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంస్థ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు వివిధ శాఖల్లో పనిచేస్తున్న మైనారిటీ ఉద్యోగులు తమ సమస్యలను యునైటెడ్ టీమ్ దృష్టికి తీసుకురావాలని వాటికి తగిన ప్రాతినిధ్యం కల్పించి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు సయ్యద్ ఖాలిద్ హుస్సేన్ జిల్లా అధ్యక్షులు ములుగు సయ్యద్ అసద్ మొహియుద్దీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజ్ కోశాధికారి మొహమ్మద్ రఫీక్ ఉపాధ్యక్షులు లాల్ మొహమ్మద్ ఉపాధ్యక్షులు షేక్ షగుఫ్తా మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు





## పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు

# మేయర్ మహంకాళి స్వామి పిలుపు

- **కాలువల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదని హెచ్చరిక**
- **సంజయ్ నగర్, జ్యోతి నగర్ ప్రాంతాల్లో పర్యటన**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**

రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలు తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకున్నట్లే పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 11వ డివిజన్‌లోని సంజయ్ నగర్, జ్యోతి నగర్ ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ కారెంగుల రమ్య, నాయకులు దాసరి విజయ్ తదితరులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజలు సహకరించి చెత్తను బయట వేయకుండా ఉంటే కాలువలు సాఫీగా ప్రవహిస్తాయని, పూడిక తొలగించడానికి భారీగా ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాలువల్లో పాడైన కూలర్లు, పరుపులు వంటి భారీ వస్తువులు పడేయడం విచారకరమని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై జరిమానా విధించాల్సి వస్తుందని హెచ్చరించారు.

మునిసిపల్ సిబ్బంది, వాహనాల సహాయంతో శుభ్రత పనులు కొనసాగుతున్నాయని, గతంలో లాగా లక్షల రూపాయల వ్యయం అవసరం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పర్యటనలో భాగంగా రోడ్ల పక్కన పెరిగిన చెట్లు, కొమ్మలను తొలగించి, పిచ్చి మొక్కలు, పొదలను శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్లైన్ వంతెన వద్ద రైల్వే ట్రాక్ పక్కన కాలువలో చైన్ జేసీబీ సహాయంతో పూడికను తొలగించి నీటి ప్రవాహాన్ని సాఫీగా మార్చారు. సంజయ్ నగర్‌లో అర్ధాంతరంగా నిలిచిపోయిన భవనాన్ని పూర్తి చేసి స్వశక్తి మహిళలకు ఉపయోగపడేలా చేస్తామని మేయర్ హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఇళ్లపై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు.

నగర పాలక సంస్థ సేవలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా కాలువ నిర్మాణం చేపడతామని, ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 11వ డివిజన్ ప్రజలు మేయర్‌కు ఘన స్వాగతం పలికి, నోట్ పుస్తకాలు అందజేశారు. వృద్ధురాలు దాసరి కొమురమ్మ అందించిన నోట్ పుస్తకాన్ని స్వీకరించిన మేయర్ ఆమె అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, డీఈఈ అఫ్జాల్, ఏఈ అన్వేష్, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, జవాన్ అడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆశాజ్యోతి విజయరమణారావు!!

- **కష్టానికి దక్కిన ఫలితం 'ప్రభుత్వ విప్' పదవి**
- **ప్రజా పాలనకు ఆదర్శ నేత చింతకుంట**
- **నాయకత్వానికి నిలువుటద్దం విజయరమణారావు**
- **49వ డివిజన్ కార్పొరేటర్ సాగి ప్రశంసల జల్లు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**
ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అంకితభావానికి, కష్టానికి దక్కిన ఫలితమే నేడు ఆయనకు దక్కిన ఈ ఉన్నత పదవి అని 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ రావు కొనియాడారు. నిరుపేదల ఆశాజ్యోతిగా, సామాన్య ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రజా పాలనకు ఆదర్శ నేతగా నిలుస్తున్న విజయరమణారావును ఘనంగా సత్కరించడం తమ కనీస బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఆయన నాయకత్వం జిల్లాకే గర్వకారణమని, రాష్ట్ర ప్రభుత్వంలో విప్‌గా బాధ్యతలు చేపట్టడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి మరింత వేగవంతం అవుతుం



దని సంతోష్ రావు ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన సమస్యలను గుర్తించి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న విజయరమణారావు అడుగుజాడల్లో తామంతా నడుస్తామని ఆయన స్పష్టం చేశారు. నాయకుడికి ఉండాల్సిన సహనం, కార్యదక్షత ఆయనలో మెండుగా ఉన్నాయని, పేద ప్రజల ఇళ్లలో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్నాడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విప్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సంతోష్ రావు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం అందుబాటులో ఉండే ఇలాంటి నాయకుడిని గౌరవించుకోవడం కార్యకర్తలకే కాకుండా ప్రజలందరికీ గర్వకారణమని ఆయన ఉద్ఘాటించారు.

# ప్రజా సమస్యపై "సంతోష" అస్త్రం..!!

- **భవానీ నగర్ డ్రైనేజీ సమస్యకు చెక్**
- **అనుకున్నదే తడవుగా.. ఆగమేఘాల మీద డ్రైనేజీ నిర్మాణం**
- **అధికారులను పరుగులు పెట్టించి, నిధులు సాధించి, పనులు ముగించిన సాగి**
- **చివరకు "సాగి"న అభివృద్ధి.. తీరిన మురుగు కష్టం**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**
ప్రజా సమస్యల పట్ల మెరుపు వేగంతో స్పందిస్తూ, మాట ఇస్తే మడమ తిప్పని నేతగా 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ మరోసారి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. భవానీ నగర్ కాలనీ వాసుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న డ్రైనేజీ సమస్యకు ఆయన శాశ్వత పరిష్కారం చూపి ఆపద్బాంధవుడిలా నిలిచారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ వార్డు నుండి వెలువడే కలుషిత నీరు కాలనీలోకి ప్రవహిస్తూ, భూగర్భ జలాలను సైతం విషతుల్యం చేస్తూ బోర్లలోకి చేరుతున్నవైనాన్ని గమనించిన ప్రజలు ఆందోళనతో తమ గోడును కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ వాసుల ఆరోగ్యం ప్రమాదంలో పడకూడదన్న తపనతో సంతోష్ కుమార్ తక్షణమే రంగంలోకి దిగి, మున్సిపల్ అధికారులతో అత్యవసరంగా మాట్లాడి డ్రైనేజీ లైన్ కోసం నిధులను మంజూరు చేయించారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా, 'అనుకున్నదే తడవుగా' యుద్ధప్రాతిపదికన పనులను పర్యవేక్షించి రికార్డు స్థాయిలో డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేయించి ప్రజల ఇక్కట్లను దూరం చేశారు. అపరిశుభ్రత కోరల్లో చిక్కుకున్న భవానీ నగర్ ఇప్పుడు ఈ కొత్త డ్రైనేజీ వ్యవస్థతో ఉపశమనం పొందుతుండటంతో, స్థానికులు సంతోష్ కుమార్ పనితీరును ప్రశంసిస్తూ జేజేలు పలుకుతున్నారు. ప్రజాప్రతినిధి అంటే కేవలం పదవి కోసం కాకుండా, ప్రజల కష్టాల్లో తోడుండే వ్యక్తని నిరూపించిన ఆయనపై కాలనీ ప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారు.

# స్పీడ్ పెంచిన 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి

- **జెసిబితో చెట్ల తొలగింపు – రోడ్డు క్లియర్**
- **సిట్టింగ్ బెంచీలు చెట్ల నీడలోకి మార్పు**
- **కార్పొరేటర్ సాగి సంతోష్ రావు కు స్థానికుల ప్రశంసలు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. శారద నగర్ నుంచి పద్మావతి కాలనీకి వెళ్లే రహదారి పక్కన ఉన్న చెట్లు, పొదలను శుక్రవారం జెసిబి సహాయంతో తొలగించారు.

ఈ కార్యక్రమాన్ని 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ రావు స్వయంగా పర్యవేక్షించారు. రహదారి మూల మలుపు వద్ద చెట్లు, పొదలు ఉండడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత కోసం ఈ చర్యలు తీసుకున్నారు. చెట్ల కొమ్మలు, ముళ్లపొదలను తొలగించి రహదారిని సమతలంగా చేశారు.

అలాగే అపార్ట్మెంట్ల పక్కన ఉన్న ముళ్లపొదలను కూడా తొలగించారు. ఈ పనుల వల్ల స్థానికులకు సౌకర్యం కలిగిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ఇంకా, అక్కడ ఉన్న సిట్టింగ్ బెంచీలను ఎండ తాకిడి ఎక్కువగా ఉండడంతో చెట్ల నీడలోకి స్థానికుల సహకారంతో మార్చారు.

ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగండ్ల రవి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాస సత్యనారాయణ, కాలనీవాసులు సంతోష్, రామచంద్రరావు, డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







- **రోజుకు మూడు షిఫ్ట్‌లలో నీటి పిచికారీతో కార్మికులకు, పర్యావరణానికి లాభం చేకూరనుంది**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**
అర్జీ1జిడికె సి.యస్.పి నుండి ఓసి5 బొగ్గు రవాణా మార్గంలో దుమ్ము, ధూళి సమస్యలను అరికట్టేందుకు నూతనంగా కొనుగోలు చేసిన 12 కేఎల్డి సామర్థ్యం గల వాటర్ ట్యాంకర్‌ను జిడికె1 గ్రూప్ ఏజెంట్ యల్. రమేష్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏజెంట్ రమేష్ మాట్లాడుతూ..., వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ప్రతిరోజూ మూడు షిఫ్ట్‌లలో వాటర్ స్ప్రేయింగ్ నిర్వహించడం ద్వారా సి.యస్.పి పరిసరాల్లో దుమ్ము, ధూళి సమస్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. నిత్యం వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి పిచికారీ చేయడం వల్ల కార్మికులకు ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఇక, ఈ చర్యలతో పని ప్రదేశం శుభ్రంగా ఉండటమే కాకుండా కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను కూడా సమర్థవంతంగా పాటించినట్లు అవుతుందని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, జిడికె 1 & 3 గని మేనేజర్ జక్కుల్‌వార్ సుదీర్, పర్యావరణ అధికారి వేణు, సి.యస్.పి ఇంజనీర్ శ్రీనివాస్, సి.యస్.పి ఫిట్ సెక్రటరీ బండి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# ఎన్‌టీపీసీ లో ఎస్ఆర్ఎస్ఎం 2025–26 క్రీడోత్సవాలు విజయవంతం

- **ఉత్సాహభరితంగా ముగిసిన దక్షిణ ప్రాంత క్రీడా సమ్మేళనం – విజేతలకు బహుమతుల ప్రదానం**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**
రామగుండం ఎన్టిపిసిలో నిర్వహించిన సదర్న్ రీజియన్ స్పోర్ట్స్ మీట్ (ఎస్ఆర్ఎస్ఎం) 2025-26 ఏప్రిల్ 2న ఉత్సాహభరితంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందన్ కుమార్ సమంత హాజరై క్రీడాకారులను అభినందించారు. పలుదినాల పాటు జరిగిన ఈ క్రీడా పోటీలలో ఎస్ఆర్ఎస్ఎం, సింహాద్రి, ఎన్టిఈసిఎల్ వల్లూర్, కుద్గి, రామగుండం, తెలంగాణ యూనిట్లకు చెందిన జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. పురుషుల వాలీబాల్, మహిళల బాస్కెట్‌బాల్, పురుషులు మరియు మహిళల స్విమ్మింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహించబడగా, క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడా సమ్మేళనం ఉద్యోగుల మధ్య స్నేహభావం, జట్టు భావన, ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ముగింపు కార్యక్రమంలో విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు, పతకాలు, పురస్కారాలు అందజేశారు. ముఖ్య అతిథి క్రీడాకారుల ప్రతిభను ప్రశంసిస్తూ, క్రీడలు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో ముఖ్యమైనవని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ధన్యవాద ప్రసంగంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
ఆదివారం
05-04-2026

# ఎన్‌టీపీసీ దక్షిణ ప్రాంతానికి నూతన బాస్

- అజయ్ శర్మ అదనపు బాధ్యతలు స్వీకరణ
- మూడు దశాబ్దాల అనుభవం మెకానికల్ ఇంజనీరింగ్ నుండి ప్రాజెక్ట్ లీడర్షిప్ వరకు
- తెలంగాణ కీలక అధికారులతో భేటీ
- సాంకేతిక సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తానాని హామీ



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**

ఎన్టిపిసి దక్షిణ ప్రాంతంలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజినీరింగ్, క్వాలిటీ మరియు ఇన్స్పెక్షన్)గా ఉన్న అజయ్ శర్మ, తక్షణ ప్రభావంతో రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సౌత్)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన అజయ్ శర్మ 1989లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీగా ఎన్‌టీపీసీలో తన కెరీర్ ప్రారంభించారు. అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ నుండి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందిన ఆయన, ఫైనాన్స్‌లో ఎంబీఏ పూర్తి చేశారు. ఆపరేషన్స్, మెయింటెనెన్స్, ప్రాజెక్ట్ లీడర్‌షిప్ రంగాల్లో విశేష అనుభవం సంపాదించారు. దాద్రి, సి సి ఈ ఓ సి వంటి ప్రముఖ ప్రాజెక్టుల్లో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన, ఇటీవల కహల్‌గావ్ ప్రాజెక్ట్ హెడ్‌గా సేవలందించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయన నవీన్ మిట్టల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఎనర్జీ), తెలంగాణ ప్రభుత్వాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫ్లెక్సిబుల్ ఆపరేషన్స్, బాయిలర్ ట్యూబ్ ఫెయిల్యూర్ వంటి సాంకేతిక సమస్యల పరిష్కారంలో ఎన్‌టీపీసీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే, దేవేంద్ర సింగ్ చౌహాన్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (పర్సనల్) ను కూడా కలుసుకుని ప్రాంతీయ భాగస్వామ్య సంస్థలతో సమన్వయం పెంపుపై చర్చించారు. సాంకేతిక నైపుణ్యం మరియు నాయకత్వ లక్షణాలతో ప్రసిద్ధి చెందిన అజయ్ శర్మ నియామకం ద్వారా ఎన్‌టీపీసీ దక్షిణ ప్రాంతంలో పనితీరు మరింత మెరుగుపడటంతో పాటు, స్టేక్‌హోల్డర్‌లతో సంబంధాలు బలోపేతం అవుతాయని అధికారులు భావిస్తున్నారు.

# కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అభద్రతా భావానికి నిదర్శనం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్



**గోవిందరావుపేట, ఏప్రిల్ 4( డి డి 9 వార్త)**

కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అభద్రతా భావానికి నిదర్శనం అని,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ అన్నారు. నరసింహ నాయక్ మాట్లాడుతూ మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై కాంగ్రెస్ నాయకులు అనవసర విమర్శలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

మేడారం జాతరలో జరిగిన ఘటనలో ఒక చిన్నారి అంగవైకల్యం పొందిన నేపథ్యంలో, ఆ కుటుంబాన్ని పరామర్శించడం పూర్తిగా మానవతా దృక్పథంతోనే జరిగిందని స్పష్టం చేశారు. దీనిని కూడా రాజకీయంగా మలచడం కాంగ్రెస్ నాయకుల అనారోగ్యకరమైన రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.


జిల్లాలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, నిరుపేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ లక్ష్మణ్ బాబు ప్రజలతో మమేకమవుతున్నారని కొనియాడారు. ఆయన సేవా కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం తగ్గిపోతుండటంతో, బీఆర్ఎస్ పార్టీపై అప్రాసంగిక విమర్శలు చేస్తున్నారని నరసింహ నాయక్ ఎద్దేవా చేశారు.

అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం విమర్శలకే పరిమితమైతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# తప్పు ఒకరిది.... శిక్ష నలుగురికి!!

- మృత్యు వేగం.. సింగరేణి ఇంట విషాద రాగం
- ప్రాణం తీసిన 'తొందర'.. ముక్కలైన ఒక ఉద్యోగి కల
- రహదారిపై రక్తపాతం... యమపాశమైన నిర్లక్ష్యం
- విధి వంచించింది... మృత్యువు కబళించింది
- ఒకరి మృతి ....మరో ముగ్గురికి తీవ్ర గాయాలు
- నియమాలు గాలికే.. ప్రాణాలు గాలిలోకేనా?
- అవగాహన సదస్సులు అలంకారప్రాయమేనా?
- మార్పు రాని మనిషి తీరు
- రక్తసిక్తమైన రహదారి: అతివేగం.. ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్న విషాదం




**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 04 (డిడి9 వార్త):**

రోడ్లపై నెత్తురు ఏరులై పారుతోంది. గమ్యస్థానానికి చేరాల్సిన ప్రాణాలు సగం దూరంలోనే గాలిలో కలిసిపోతున్నాయి. తాజాగా అతివేగం ఒక సింగరేణి ఉద్యోగి కుటుంబాన్ని తీరని శోకసంద్రంలో ముంచేసింది. కళ్లముందే తిరుగుతున్న మనిషి, స్వల్ప నిర్లక్ష్యం కారణంగా విగతజీవిగా మారడం స్థానికులను కలచివేస్తోంది.

**ఘోర ప్రమాదం: కళ్లముందే కదిలిన ప్రాణం**

విశ్వసనీయ సమాచారం ప్రకారం, అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. సింగరేణి ఉద్యోగి ప్రయాణిస్తున్న కారు నియంత్రణ కోల్పోవడంతో, నడి రోడ్డుపైనే ఉన్న కరెంట్ స్థంభాన్ని అతి వేగంగా గుద్దుకుని ఆయన భయానక రీతిలో ప్రాణాలు విడిచారు. ఆ కారులో ఉన్న మిగతా ముగ్గురు తీవ్ర గాయాల పాలు అయ్యారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతదేహం పడి ఉన్న తీరు, అక్కడ చెల్లాచెదురుగా పడి ఉన్న వస్తువులు ప్రమాద తీవ్రతకు అద్దం పడుతున్నాయి. క్షణకాలం పాటు జరిగిన ఈ ఘోరం ఆ కుటుంబంలో ఎన్నటికీ పూడ్చలేని లోటును మిగిల్చింది.

**అవగాహన సదస్సులు.. కాగితాలకే పరిమితమా?**

ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. "హెల్మెట్ ధరించండి సీట్ బెల్ట్ పెట్టుకోండి, ప్రాణాలను రక్షించుకోండి", "అతివేగం ప్రమాదకరం" వంటి నినాదాలు కేవలం ఫ్లెక్సీలకే పరిమితమవుతున్నాయి.

**నిబంధనల పట్ల కనీస బాధ్యత లేకపోవడం.**

శిక్షల పట్ల భయం లేకపోవడం.

అవగాహన కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం తగ్గడం. వీటన్నింటి వల్ల రోడ్డు ప్రమాదాల గ్రాఫ్ ఏమాత్రం తగ్గడం లేదు. నిబంధనలు పెడచెవిన.. కన్నీటి సంద్రంలో కుటుంబాలు ఒక్క నిమిషం ముందు వెళ్లాలనే ఆరాటం, నిబంధనలను ఉల్లంఘించాలనే అత్యుత్సాహం వెనుక ఎంతటి విషాదం దాగి ఉందో ఈ ఘటన మరొకసారి నిరూపించింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ సింగరేణి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటుతున్నాయి. "చట్టాలు మన రక్షణ కోసమే కానీ, శిక్షలు వేయడానికి కాదు అన్న సత్యాన్ని వాహనదారులు ఎప్పుడు గుర్తిస్తారు?" అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**మార్పు ఎక్కడ రావాలి?**

కేవలం జరిమానాలు విధిస్తే సరిపోదు. వాహనదారుడి ఆలోచనా విధానంలో మార్పు రావాలి. స్వయం నియంత్రణ ప్రతి ఒక్కరూ తమ ప్రాణం వెనుక ఒక కుటుంబం ఉందని గుర్తించాలి. కఠిన అమలు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారి పట్ల ఎటువంటి మినహాయింపులు ఉండకూడదు. విద్యార్థి దశ నుండే బోధన ట్రాఫిక్ రూల్స్ ప్రాముఖ్యతను చిన్నతనం నుండే నేర్పించాలి.

**స్వయంకృతాపరాధమే మృత్యుపాశం!!**

నిబంధనలను పాటించకపోవడం అనేది ఒక స్వయంకృతాపరాధం. ఆ తప్పిదం తిరిగిరాని లోకాలకు తీసుకెళ్లే వరకు మనకు కనువిప్పు కలగదా? ఒక్కసారి ఆలోచించండి.. రోడ్డుపై మీ వేగం మీ కుటుంబం నవ్వులను దూరం చేయకూడదు.

నిబంధనలు పాటిద్దాం సురక్షితంగా ఇంటికి చేరుకుందాం అని నిత్యం వాహనం నడిపేటప్పుడు జపించండి.

# కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

- కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో బలవంతంగా సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేయటం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి...
- ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి వీధిలోకి ప్రజలు వస్తారు...

**అశ్వరావుపేట:ఏప్రిల్ 04 (డిడి 9 వార్త)**

ఈరోజు గజ్వేల్‌లో BRS అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ KCR గారి క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేసి అద్దాలు,ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంతో పాటు గోడలపై బలవంతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి.వెంకటేశ్వర్లు దీనిని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ ఏకంగా ప్రజాప్రతినిధుల క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.. ముమ్మాటికి ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరిచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తుంది. ఏకంగా ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతిని భద్రతలు ఉన్నట్లా లేనట్లా? కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు మీడియాపై దాడులు.. నిత్యకృతం కావడం సిగ్గుచేటు.. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీస్ యంత్రాంగం కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ సైన్యంలో మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? ఒకవైపు "హేట్ స్పీచ్ బిల్ " పేరుతో ప్రజల ప్రతిపక్షాలు, నోరు మూయిస్తూ.. మరోవైపు కాంగ్రెస్ గుండాలతో దాళ్లు చేయించడం ఎలా మీ ప్రజా పాలన? ఇందరమ్మ రాజ్యం అని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? సీఎం మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలను గాలికి వదిలేస్తారా? ముఖ్యమంత్రి మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే.. ఇక్కడ పాలన ఎవరు చూస్తారు?

టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు?



ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు..

మీ అణిచివేతలకు మీ నిర్బంధాలకు మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు. ప్రజా ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగున నిరదీస్తూనే ఉంటాం ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉంటాం. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గుండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతున్నాం. ఇలాంటి దాడులను ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజల విధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాం.. ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు..

మీ అణిచివేతలకు మీ నిర్బంధాలకు మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు. ప్రజా ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగున నిలదీస్తూనే ఉంటాం ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉంటాం.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గుండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతున్నాం.

ఇలాంటి దాడులను ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజల విధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాం..

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోయం వీరభద్రం, మండల అధ్యక్షులు జుజ్జూరీ వెంకన్న బాబు, ప్రకాష్ మాస్టారు, చెన్నారావు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.






# దమ్మపేట మండలం లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

- **ఇటీవల మరణించిన పలువురు కుటుంబాలను స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి పరమర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే.**
- **పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె...**

**అశ్వరావుపేట:ఏప్రిల్04 (డిడి9 వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. ఇటీవల మరణించిన పలువురు కుటుంబాలను స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పసుమర్తి చిన్నబాబు, అబ్దుల్ జిన్నా గారి అమ్మగారు, ఎండి వలి పాషా గారి అమ్మగారు, గోవిందాచారి గారి కుమార్తె మృతి పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబాల బాధను పంచుకున్నారు. ఈ సందర్భంగా "ఇలాంటి కష్టకాలంలో మనం ఒకరికొకరం తోడుగా నిలవడం ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. తదనంతరం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మాట్లాడిన ఆయన సమాజంలో శాంతి, ఐక్యత అనేవి అత్యంత ముఖ్యమని, ప్రజలు అందరూ కలిసికట్టుగా శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పాస్టర్లు, ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో తాగునీటి సరఫరా పై బోనకల్ పంచాయితీ ప్రత్యేక దృష్టి

- **తాగునీటిని వృధా చేయకండి**
- **ఉప సర్పంచ్ బానోతు కొండ**

**బోనకల్,ఏప్రిల్ 04,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించారు. గ్రామంలోని ప్రతి వార్డుకు శుద్ధమైన తాగునీరు అందేలా పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది.

పైపులైన్ల మరమ్మత్తులు, లీకేజీల నివారణ వంటి పనులను వేగవంతం చేశారు. అలాగే నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పంచాయతీ పాలకవర్గం నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.

గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందించడం ప్రధాన లక్ష్యంగా పంచాయతీ కృషి చేస్తుందని సర్పంచ్ బానోతు జ్యోతి తెలిపారు. ప్రజలు కూడా నీటిని వృథా చేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



**తాగునీటిని వృధా చేయకండి**

తాగునీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని ఉప సర్పంచ్ బానోతు కొండ పిలుపునిచ్చారు. గ్రామంలో అందరికీ సరిపడా నీరు అందించాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అవసరమైనంత మాత్రమే నీటిని ఉపయోగించాలి, ట్యాపులు ఓపెన్‌గా వదిలేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ ద్వారా భవిష్యత్ తరాలకు కూడా ఈ వనరును కాపాడవచ్చని తెలిపారు.గ్రామాభివృద్ధిలో భాగంగా తాగునీటి పరిరక్షణలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

# సీతారామపురం పంచాయతీ భవన నిర్మాణంలో పారదర్శకత ఎక్కడ?

- **నిబంధనలకు విరుద్ధంగా తీర్మానం..**
- **అధికారుల తీరుపై గ్రామస్థుల ఆగ్రహం**
- **తక్షణమే గ్రామసభ నిర్వహించాలని డిమాండ్**
- **అశ్వాపురం మండలంలో వివాదాస్పదంగా మారిన స్థల ఎంపిక**



**అశ్వాపురం, ఏప్రిల్ 04 (డిడి9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయ నిర్మాణ వ్యవహారం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. భవన నిర్మాణానికి సంబంధించిన స్థల ఎంపిక ప్రక్రియలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ఈ నిర్ణయం పారదర్శకతకు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ, పనులు తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**నిబంధనలు తుంగలో..**

తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం, గ్రామ పంచాయతీ పరిధిలోని కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు అన్ని అనుబంధ గ్రామాల ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. అయితే, సీతారామపురంలో కేవలం ఒక్క రోజు ముందు మాత్రమే మొక్కుబడిగా సమాచారం ఇచ్చి, అత్యంత గోప్యంగా గ్రామసభ నిర్వహించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మెజారిటీ ప్రజలకు సమాచారం అందకుండా చేసి, అతి తక్కువ మంది సమక్షంలో చేతులెత్తేయించి తమకు అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేసుకోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని వారు వాపోతున్నారు.

**అధికారుల పాత్రపై అనుమానాలు**

ఈ వ్యవహారంలో ఎంపీడీవో మరియు పంచాయతీ కార్యదర్శి తీరుపై హనుమాన్ ఆలయ సమీప కాలనీ వాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులే ఒక వర్గానికి కొమ్ముకాస్తూ, గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని మండిపడుతున్నారు. గతంలో ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టిన సమయంలో, పంచాయతీ కార్యాలయాన్ని తమ హ్యామ్లెట్ (హనుమాన్ ఆలయ ప్రాంతం) పరిధిలో నిర్మిస్తామని అధికారులు లిఖితపూర్వక లేదా మౌఖిక హామీలు ఇచ్చారని, కానీ ఇప్పుడు ఆ హామీని విస్మరించి పాత ప్రాంతంలోనే పనులు ప్రారంభించడం అన్యాయమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామస్థుల డిమాండ్**

నిబంధనలకు విరుద్ధంగా జరిగిన తీర్మానాన్ని రద్దు చేసి, తక్షణమే అందరికీ తెలిసేలా బహిరంగ గ్రామసభ నిర్వహించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. అప్పటి వరకు నిర్మాణ పనులు నిలిపివేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం కాలనీ వాసులు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి దుర్మార్గం..

- **దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..**
- **మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు.**



**మణుగూరు.ఏప్రిల్ 4 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ గారి క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడాన్ని పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు తీవ్రంగా ఖండించారు. మాజీ సీఎం క్యాంప్ ఆఫీస్ కు కూడా రక్షణ కల్పించలేని స్థితిలో మన పోలీసులు ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. కార్యాలయంపై దాడి జరుగుతున్నప్పుడు అక్కడే ఉన్న పోలీసులు కనీసం అడ్డుకోకపోవడం, చోద్యం చూస్తూ నిలబడి ఉండడం సరైనది కాదు అని ఆయన అన్నారు.ఇప్పటికైనా దోషులను గుర్తించి కేసులు నమోదు చేయాలని, దాడికి కారణమైనవారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. కాంగ్రెస్ కు రోజులు దగ్గర పడ్డాయని ,అభివృద్ధి చేస్తారని ప్రజలు అధికారం ఇస్తే.. అరాచకాలు చేస్తున్నారని అన్నారు.కూల్చుడు,కూలగొట్టుడు, దాడిచేసుడే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని.., మాకు అభివృద్ధి చేయడమూ తెలుసు,అరాచక శక్తులను కట్టడి చేయడమూ తెలుసు అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.అభివృద్ధి చేతకాక ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారని, ప్రజల ఆస్తులపై పాలకులే దాడులు చేస్తుంటే.. ఇంతకంటే దారుణం ఏముంటుంది అని దీనికి పాలకులు సిగ్గు పడాలని ఎద్దేవా చేశారు.

కాలం గడుస్తున్నకొద్దీ రేవంత్ సైన్యంలో గుబులు పుడుతుందని, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో పలుచన అవుతున్నామని నాయకులు, కార్యకర్తలు ఏం చేయాలో అర్థం కాక ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారని.. ఇటువంటి దాడులకు అదిరేది బెదిరేది లేదని, దాడి చేసిన గూండాల భవితవ్యం కాలమే నిర్ణయిస్తుందని అన్నారు.ప్రతిపక్షాలపై దాడులు చేయడం హీరోయిజం కాదని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుచేసి చూపించాలి అని ఆయన డిమాండ్ చేశారు.




# బాలికల ఆరోగ్యానికి 'హెచ్పీవీ' శ్రీరామరక్ష

- **గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు టీకా తప్పనిసరి**
- **అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, ఏప్రిల్ 4 (డిడి9 వార్త):**

మహిళల పాలిట శాపంగా మారుతున్న గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్‌ను ఆదిలోనే అడ్డుకోవడానికి హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకమని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం భద్రాచలంలోని తన క్యాంప్ కార్యాలయంలో 'అల్లు అర్జున్ అభిమాన సంఘం' ఆధ్వర్యంలో రూపొందించిన హెచ్‌పీవీ టీకా అవగాహన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, అవగాహన లోపం వల్ల మహిళలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని నివారించే క్రమంలో 14 ఏళ్లు నిండిన ప్రతి బాలికకు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా వేయించాలి అని అన్నారు .ఈ టీకా తీసుకోవడం వల్ల భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందనీ తెలిపారు.తల్లిదండ్రులు తమ కుమార్తెల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, సరైన సమయంలో టీకా వేయించేలా చొరవ చూపాలి. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కల్పించేందుకు అల్లు అర్జున్ అభిమాన సంఘం ఇలాంటి సామాజిక కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని ఆయన కొనియాడారు. చందు, రాకేశ్ , రియాజ్, మనోజ్,నాని, రాజేష్, సాయి పాల్గొన్నారు.



# గుడ్ ఫ్రైడే సందర్భంగా వాజేడు మండలంలో “రన్ ఫర్ జీసస్” బైక్ ర్యాలీ

**వాజేడు, ఏప్రిల్ 4 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా “రన్ ఫర్ జీసస్” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వాజేడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మండలంలోని ప్రధాన వీధుల మీదుగా సాగుతూ యేసుక్రీస్తు ప్రేమ, శాంతి, సేవ సందేశాలను ప్రజలకు చేరవేసింది. విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కట్ట భాగ్య రాజు, కార్యదర్శి తొలేం ప్రసాద్, ఖజాంచి తోకల రాజు, ముప్పిరి ఆంధ్రయ్య, తోకల దాస్ తదితరులు పాల్గొన్నారు. గుడ్ ఫ్రైడే ఆధ్యాత్మికతను ప్రజల్లో విస్తరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



# టెండర్ విధానాన్ని పునఃపరిశీలించాలి

- **టెస్కో టెండర్ వల్ల నష్టాలు**
- **ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇచ్చిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్**

**భూపాలపల్లి ఏప్రిల్ 4 ( డిడి 9 వార్త )**

తెలంగాణ రాష్ట్రంలో వేలాది కుటుంబాలకు ఆధారమైన చేనేత పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అన్నారు. శనివారం నాడు ఆయన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం టెస్కో అమలు చేస్తున్న టెండర్ విధానం కారణంగా ధరల పోటీ పెరిగి, మధ్యవర్తులు తక్కువ ధరలకు పనులు దక్కించుకుంటున్నారని పేర్కొన్నారు. దీనివల్ల చేనేత కార్మికులకు తగిన కూలి అందక వారి జీవనోపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల చిన్న చేనేత సహకార సంఘాలు పోటీలో నిలవలేక ఆర్థికంగా బలహీన పడుతున్నాయని, యువత ఈ వృత్తి నుంచి దూరమవుతున్నారని తెలిపారు. ఇది కొనసాగితే సంప్రదాయ చేనేత వృత్తి కను మరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

చేనేత కార్మికులకు న్యాయమైన పారితోషికం కల్పించేలా, సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ముఖ్యంగా టెస్కో టెండర్ విధానాన్ని తక్షణమే పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి చేనేత కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు.ఆయన వెంట చేనేత సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల మహేందర్, పద్మశాలి సంఘం నాయకులు భాగవతం బిక్షపతి, రాజేష్, రవీందర్, పల్లవేని సంపత్, పెంట రంజిత్ కుమార్, పెంట వేణు, రాజేందర్ తదితరులు ఉన్నారు.





# కాంబోజ చెరువుకు మరమ్మత్తుల కరువు

- **వర్షా కాలం ముందు చర్యలు తీసుకోవాలంటున్న రైతులు**
- **20 ఏళ్లుగా సాగునీరు లేక బీళ్లుగా మారిన భూములు**
- **తూము లీకేజీతో వృథాగా పారుతున్న వర్షపు నీరు**
- **తాత్కాలిక చర్యలకే పరిమితమైన అధికారులు**
- **ప్రతిపాదనలు మాత్రమే... పనులు ఎప్పుడని రైతుల ప్రశ్న**
- **నర్సింగాపురం, ఇందిరానగరం, కామారం రైతులకు నష్టం**

**ఏటూరునాగారం క్రైమ్, ఏప్రిల్ 4 (డిడి9 వార్త):**

తాడ్వాయి మండలానికి సమీపంలోని నర్సింగాపురం గ్రామ పరిధిలో ఉన్న కాంబోజ చెరువు మరమ్మత్తుల కోసం ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభానికి ఇంకా రెండు నెలలు మాత్రమే మిగిలి ఉండగా చెరువు పరిస్థితి దారుణంగా ఉందని వారు అంటున్నారు. చెరువులో తూము లీకేజీ వల్ల వర్షపు నీరు నిల్వ కాకుండా బయటకు వృథాగా వెళ్లిపోతుందని, దీని వల్ల సాగునీరు అందక గత 20 ఏళ్లుగా పంటలు సాగు చేయలేక భూములు బీళ్లుగా మారాయని రైతులు తెలిపారు. వర్షాలు బాగా పడితేనే కొంత పంట సాగు అవుతుందని, లేకపోతే పూర్తిగా వ్యవసాయం నిలిచిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వర్షాకాలంలో చెరువులో నీరు నిలవకపోవడంతో రైతులు ఈ విషయాన్ని తాడ్వాయి తహశీల్దార్ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డికి తెలియజేయగా వారు వెంటనే స్పందించి చెరువు వద్దకు చేరుకున్నారు. రైతుల సహకారంతో ఇసుక బస్తాలను తూములో వేసి తాత్కాలికంగా నీటిని నిల్వ చేయించారు. అనంతరం ఐబి అధికారులు వచ్చి ఎండిన గడ్డి కట్టలతో తాత్కాలిక మరమ్మత్తులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం ఇప్పటికీ లభించలేదని రైతులు చెబుతున్నారు. ఇటీవల ఐబి ఉన్నతాధికారులు చెరువును పరిశీలించి మరమ్మత్తుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపినా, ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు అభివృద్ధి చెందితే నర్సింగాపురం, ఇందిరానగరం, కామారం తదితర గ్రామాల రైతులు వ్యవసాయపరంగా లాభపడతారని వారు పేర్కొన్నారు. తూము, మత్తడి, కాలువలు మరమ్మత్తు చేస్తే సాగునీరు అందుబాటులోకి వచ్చి పంటలు పండే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి చెరువు మరమ్మత్తులకు తక్షణం నిధులు మంజూరు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# సరోజిని వృద్ధాశ్రమానికి సోలార్ వెలుగులు

- **రూ. 5 లక్షల వ్యయంతో 10 కేవీ యూనిట్ ఏర్పాటు**
- **తాత బాటలో మనవడు.. తొలి జీతంతో భారీ వితరణ**

**భద్రాచలం, ఏప్రిల్ 4 డిడి9 వార్త**

సేవా కార్యక్రమాల్లో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు మరోసారి తన ఉదారతను చాటుకుంది. భద్రాచలంలోని సరోజిని వృద్ధాశ్రమంలో నివసించే వృద్ధుల సౌకర్యార్థం రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 కేవీ సోలార్ విద్యుత్తు యూనిట్‌ను శనివారం ప్రారంభించారు.

**సేవలో వారసత్వం**

ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య మనవడు, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్‌నీలిమ దంపతుల కుమారుడు సాయిపంచాక్షర్ తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ప్రవాస భారతీయుడైన ఆయన, తాను సంపాదించిన మొదటి నెల వేతనం రూ. 5 లక్షలను ఆశ్రమానికి సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు వెచ్చించడం విశేషం. గతంలోనే ఈ ట్రస్టు ఆధ్వర్యంలో ఆశ్రమ భవనాన్ని నిర్మించడంతో పాటు, నిరంతరం పలు అభివృద్ధి పనులను చేపడుతూ అండగా నిలుస్తున్నారు.

**కృతజ్ఞతలు తెలిపిన నిర్వాహకులు**

ఆశ్రమానికి విద్యుత్తు భారం తగ్గించడంతో పాటు, నిరంతర కాంతిని అందించేందుకు ముందుకు వచ్చిన దాతలకు నిర్వాహకులు సరోజిని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, జయశేఖర్‌నీలిమ దంపతులు, ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ పాల్గొన్నారు. అలాగే బూర్గంపాడు పీఏసీఎస్ మాజీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, భద్రాచలం సర్పంచి పూనెం కృష్ణ, ప్రముఖులు అడుసుమిల్లి జగదీశ్, పల్లంటి దేశప్ప, మోతుకూరి వీరయ్య, బొడ్డపాటి రామారావు, చావా లక్ష్మీనారాయణ, జలగం చంద్రశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సేజ్ హై స్కూల్‌లో యూకేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**జనగామ ఏప్రిల్ 4(డిడి 9వార్త )**

జనగామ లోని సేజ్ హై స్కూల్‌లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం నిర్వహించారు. చిన్నారుల విద్యాభ్యాసంలో తొలి మెట్టు పూర్తి చేసిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు స్కూల్ ప్రధానోపద్యాయులు వాదిరెడ్డి రోహన్ రెడ్డి దీపప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం కీలకమని తెలిపారు.

ఈ సందర్భంగా చిన్నారులు నృత్యాలు, గీతాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమం ముఖ్యాంశంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.

తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించింది.







# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలి..

- **మనదేశ పాలకులు యుద్ధ నివారణకు చిత్తశుద్ధితో కృషి చేయాలి..**
- **యుద్ధం పేరుతో గ్యాస్,పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయించకుండా చూడాలి..**
- **అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల డిమాండ్.**

**మణుగూరు.ఏప్రిల్ 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లో శనివారం నాడు అఖిలపక్షం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధాన్ని వెంటనే ఆపాలని, యుద్ధం పేరుతో గ్యాస్ పెట్రోల్ డీజిల్ కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని, మన దేశ పాలకులు యుద్ధ నియంత్రణకు చిత్తశుద్ధితో గట్టి కృషి చేయాలని డిమాండ్ చేస్తూ, మణుగూరు పట్టణం లోని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యుద్ధాన్ని నిరసిస్తూ, మణుగూరు సురక్ష బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు యుద్ధ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ప్రపంచంలోని వివిధ దేశాలపై ఆధిపత్యం కోసం యుద్ధాలు చేస్తున్నాయని, శిలాజ ఇంధనాలు, ఖనిజాలతో పాటు జల, భూవనరులను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయ చూస్తున్నారని ఆరోపించారు. దానిలో భాగంగానే 2026 ఫిబ్రవరి 28 నుండి ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు చేస్తున్నాయని, ఆయిల్ పరిశ్రమలు, వాటర్ ప్లాంట్లు,విమానాశ్రయాలు, నివాస స్థలాల పైన హాస్పిటల్స్ పైన చివరకు బడుల పైన బాంబులు వేస్తూ వేలాది మందిని హతమారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధం ప్రపంచంలోని ఎనిమిది వందల కోట్ల మందికే కాకుండా పర్యావరణానికి చివరికి భూమండలానికే ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందన్నారు. కార్పొరేట్ల, సామ్రాజ్యవాదుల అమానవీయ దాడులను వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐక్యరాజ్య సమితి నిబంధనలను ఉల్లంఘించి యుద్ధం చేస్తున్న ట్రంప్, బెంజిమెన్ లను యుద్ధ నేరస్తులుగా ప్రకటించి శిక్షించాలన్నారు. ఈ ర్యాలీలో అఖిలపక్ష నేతలు, ప్రజాసంఘాల నాయకులు,ప్రజలు స్వచ్ఛంద సంస్థల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నర్సరీ ల పరిశీలన

**మహాదేవపూర్ ఏప్రిల్ 4 ( డిడి 9 వార్త )**

మండలం లోని కాళేశ్వరం, పలుగుల, మద్దులపల్లి గ్రామపంచాయతీల లోని నర్సరీలలో జరుగుతున్న పనులను మహదేవ్ పూర్ ఎంపీడీవో రవీంద్ర నాథ్ శనివారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వేసవి ఎండల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లకు తగు సూచనలు చేశారు. ఎంపీడీవో వెంట ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాస్, ఏపీఎం రాజన్న, పలుగుల సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, సమ్మయ్య, స్వాతి ఫీల్డ్ అసిస్టెంట్లు శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## లుక్కు కోసం కాదు...లైఫ్ కోసం హెల్మెట్ పెట్టుకో – ఎస్సై తాజుద్దీన్

**గోవిందరావుపేట,ఏప్రిల్ 4( డి డి 9 వార్త)**



రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పస్రా ఎస్సై తాజుద్దీన్ సూచించారు. “లుక్కు కోసం కాదు, లైఫ్ కోసం హెల్మెట్ పెట్టుకో” అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రమాదాల సమయంలో తీవ్ర గాయాలు, ప్రాణ నష్టం జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రతి ఒక్కరూ భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని, కుటుంబ సభ్యుల కోసం అయినా జాగ్రత్తలు పాటించాలని ఎస్సై తాజుద్దీన్ కోరారు. ఇకపై హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చేగూరు పాఠశాల లో మంచినీటి ప్లాంట్ ప్రారంభం

**నందిగామ ఏప్రిల్ 4 ( డిడి 9 వార్తా ప్రతినిధి ) :**

సామాజిక బాధ్యతలో విద్యార్థులు సరికొత్త ఆదర్శాన్ని నెలకొల్పారు. హైదరాబాద్ డెమోక్రటిక్ సంఘ్‌కు చెందిన విద్యార్థులు తమ స్వంత నిధులతో రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని చేగూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు విద్యార్థిలు. ఈ వేడుక గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం చేతుల మీదుగా ప్రారంభం చేపించారు విద్యార్థులు. సర్పంచ్ మాట్లాడుతూ కేవలం చదువుకే పరిమితం కాకుండా, తోటి విద్యార్థుల ఆరోగ్యం కోసం యువతీయువకులు చూపిన చొరవ అందరికి ఆదర్శనీయమని ఈ ప్లాంట్ ద్వారా వందలాది మంది విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుతుంది తెలిపారు.

# ఏళ్లనాటి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- **సిడి తాండలో సర్పంచ్ సొంత నిధులతో బోరు**
- **సిడి తాండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం..**
- **-సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్**



**నందిగామ, ఏప్రిల్ 4 (డిడి9 వార్త):**

గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ తెలిపారు. నందిగామ మండల పరిధిలోని సిడి తాండలో మైసమ్మ దేవాలయం ఆవరణలో ఆయన సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను శనివారం తాండ పెద్దలతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చడమే ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్గదర్శకత్వంలో సిడి తాండను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సహకారంతో ప్రత్యేక నిధులను మంజూరు చేయించుకొని, నందిగామ మండలంలోనే సిడి తాండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నీటి సమస్యను సొంత ఖర్చుతో పరిష్కరించడంతో తాండ గిరిజన ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ చూపుతున్న చొరవను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు బుజ్జి శంకర్, శ్రీను నాయక్, నగేష్ నాయక్, శాంతి శ్రీను, పత్తి శ్రీను, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్ నాయక్, చందర్ నాయక్, కిషన్ నాయక్, నరేష్ నాయక్, సేవ్య నాయక్, హేమంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోటామర్రి గ్రామ శివారులో పేకాడుతూన్న ఏడుగురు పేకాటరాయులు అరెస్ట్

- **జూద క్రీడలపై కఠిన చర్యలు తప్పవు**
- **ఎస్సై పొదిలి వెంకన్న**

**బోనకల్,ఫిబ్రవరి 27,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని మోటమర్రి గ్రామ శివారులో సుబాబుల్ తోటలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మధిర పట్టణం,బోనకల్ పోలీస్ సిబ్బంది దాడులు చేసి ఆ సమయంలో ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ పొదిలి వెంకన్న తెలిపారు.బోనకల్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి, నిందితుల నుండి రూ.8200/ రూపాయలు, ఏడు మోటార్ సైకిల్లు,పేక ముక్కలు సీజ్ చేసినట్లు తెలిపారు.పేకాట గానీ కోడిపందాలు గానీ మండలంలో ఎక్కడ జరిగిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరికైనా తెలిస్తే సమాచారం అందజేయాలన్నారు. మండలంలో జూద క్రీడలపై కఠినంగా వ్యవహరిస్తామని,నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.



## మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే
# కెసిఆర్ క్యాంప్ కార్యాలయం పై దాడి దుర్మార్గం..

- **కాంగ్రెస్ గుండాలదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..**
- **పాలన చేతకాకే దాడులు..**
- **ఇది ఇందిరమ్మ రాజ్యమా గుండాల రాజ్యమా...**
- **బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు..**

**ఏప్రిల్ 04 డిడి9 వార్త వెంకటాపురం.**

తెలంగాణ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడి చేయడాన్ని వెంకటాపురం మండలం బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు తీవ్రంగా ఖండించారు. మాజీ సీఎం క్యాంప్ ఆఫీస్ కు కూడా రక్షణ కల్పించలేని స్థితిలో మన పోలీసులు ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. కార్యాలయం పై దాడి జరుగుతున్నప్పుడు అక్కడ ఉన్న పోలీసులు కనీసం అడ్డుకోకపోవడం, చోద్యం చూస్తూ నిలబడి ఉండడం సరైనది కాదు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా దోషులను గుర్తించి కేసులు నమోదు చేయాలని, దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ కు రోజులు దగ్గర పడ్డాయని, అభివృద్ధి చేస్తారని ప్రజలు అధికారం ఇస్తే అరాచకాలు చేస్తున్నారని ఆయన అన్నారు. అభివృద్ధి చేతకాక ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారని ప్రజల ఆస్తులపై పాలకుల దాడులు చేస్తుంటే ఇంతకంటే దారుణం ఏముంటుంది అని దీనికి పాలకులు సిగ్గుపడాలని ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రజల్లో పంచిన అవుతున్నామని నాయకులు, కార్యకర్తలు ఏం చేయాలో అర్థం కాక ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారని.. ఏంటి దాడులకు అదిరేది బెదిరేది లేదని దాడి చేసిన గుండాల భవితవ్యం కాలమే నిర్ణయిస్తుందని ఆయన అన్నారు. ప్రతిపక్షాలపై దాడులు చేయడం ఆపి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

